

## హాస్టల్లో ఉన్న సమస్యలను

# వెంటనే పరిష్కరిస్తా..

### ఎమ్మెల్యే జిఎస్ఆర్

శాయంపేట ఆగస్టు 8 ప్రజా జ్యోతి : కస్తూరిబా బాలికల హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యేకస్తూరిబా బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించారు.

7 లో..


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 9-08-2025 పేజీలు : 8




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 08,(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జి ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొదటి బ్లాకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులను పలువురు లబ్ధిదారులు నూతన వస్త్రాలను బహూకరించారు.

## ప్రతి నిరుపేద సొంతింటి

# కలను సాకారం చేస్తున్నాం

- మూడు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు - ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



8 లో..

## గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్పిలు ప్రత్యేక

# శ్రద్ధ వహించాలి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి ఆర్ పి లకు మొక్కలు అందజేసిన చేసిన మేయర్

6 లో..

- బోరు నీటితో గ్రామ ప్రజల అవస్థలు చర్మ సమస్యలు వస్తున్న పట్టించుకోని గ్రామపంచాయతీ
- బోరు నీటిని గ్రామంలో విడుదల చేయడంతో నీటిలోఫంగస్ చేరి చర్మ వ్యాధులు ప్రబలుతున్న
- నీటిని పరీక్షించకుండా వదులుతున్నారని ప్రజల ఆరోపణ
- నీటిని శుద్ధి చేసి పంపించాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు

5 లో..

## త్రాగునీటి వల్ల చర్మ సమస్యలు

# పట్టించుకోని గ్రామపంచాయతీ



## సౌభాగ్యలక్ష్మీ..రావమ్మా..!



**సంగెం,ఆగస్టు08(ప్రజాజ్యోతి):**
శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా పలు నివాసాల్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు.మండల కేంద్రంలో ఉన్న శ్రీ సంఘమేశ్వరస్వామీ దేవాలయంలో పూజారి అప్పే నాగార్జున శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలను అమ్మవారికి అలంకరించారు.అమ్మవారి సన్నిధిలోని శ్రీచక్రానికి పూజలు నిర్వహించి ఉద్యాపన వ్రతం చేశారు.అమ్మవారికి ఒడి బియ్యం పోయడంతోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు.మహిళలు వరలక్ష్మి వ్రతం చేసుకోవడం వళ్ళ పసుపు కుంకుమలు పాడిపంటలు స్త్రీలకు సౌభాగ్యం ఆయురారోగ్యాలతో కుటుంభం బాగుండాలని కోరుకుంటారని వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## నీవు నాకు రక్ష. నేను నీకు రక్ష. మనం దేశానికి రక్ష.

### మండల శాఖ ప్రముఖ్ మార్తా మార్కండేయ.

### ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు.

**నల్లబెల్లి,ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**రాఖీ పౌర్ణమి సంధర్భంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వం - ప్రైవేట్ పాఠశాలల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నల్లబెల్లి శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థినులతో విద్యార్థులకు రాఖీలు కట్టించారు అనంతరం నల్లబెల్లి మండల శాఖ ప్రముక్ మార్తా మార్కండేయ మాట్లాడుతూ రక్షాబంధన్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతల కు చిహ్నంగా నిలిచే



రాఖీ పండుగను మండల కేంద్రంలోని విద్యార్థులందరూ శుక్రవారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం దేశానికి రక్ష అని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు రాఖీలు కట్టి బంధుత్వాన్ని, ప్రేమను, సౌభ్రాత్రతను చాటారు. బాలికలు బాలురకు రాఖీలు కట్టి వారి రక్షణ బాధ్యతను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రమోద్, కోటి కడియాల విజయ్, ప్రతి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

**రఘునాథపల్లి, ఆగస్టు 8( ప్రజాజ్యోతి):**నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం



రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామ ముదిరాజ్ సంఘం యూత్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈసందర్భంగా ముదిరాజ్ సంఘం యూత్ నాయకులు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. పండుగ సాయన్న సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాసరి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ మడికంటి కర్ణాకర్, మాజీ ఉపసర్పంచ్ దాసరి నర్సింహులు, యూత్ అధ్యక్షులు దాసరి హరీష్, దాసరి సందీప్, మడికంటి శంకర్, దాసరి నవీన్, రాకేష్, రవి, అనీల్, యాకయ్య, అజయ్, కార్తీక్, చంద్రయ్య,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా జాతీయ రహదారిపై గల కల్వర్టు మరమ్మత్తు

### -సీఐ శ్రీనివాస్ రెడ్డి



**రఘునాథపల్లి, ఆగస్టు 8( ప్రజాజ్యోతి):**
హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిలో గల రఘునాథపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా కలిగిన కల్వర్టు మూసి పోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం రాత్రి అకాల వర్షంతో జాతీయ రహదారి పై భారీగా నీరు చేరడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది రాత్రి ఏలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.శుక్రవారం జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి జెసిబి సహాయంతో కల్వర్టు మరమ్మత్తులు వేగవంతం చేశారు.సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న మూడు రోజుల్లో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా కల్వర్టు పనులను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ.. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ కల్వర్టుకు ప్రధానంగా గ్రామం నుండి వచ్చే నీరు అధికం కావడంతో అందులో వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ప్రతి సంవత్సరం ఈ కల్వర్టు వద్ద నీరు నిలిచి జాతీయ రహదారికి అంతరాయం కలిగిస్తుందని వారు అన్నారు. రానున్న రోజుల్లో అధిక వర్షాలు నవోదయ అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో కల్వర్టును యుద్ధ పాతిపదికన పనులు చేపట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్, స్థానిక కార్యదర్శి బాలు, కారోబార్ అజ్మత్,మాజీ వార్డ్ నెంబర్ కడారి చిన్న నాగేష్,శతారాశి నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్, బిసి సంఘాల నాయకులు



**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :**
బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగ ఉపాధి రంగాలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై కాంగ్రెస్ పార్టీ, బీసీ సంఘాల పిలుపులో భాగంగా చలో ఢిల్లీ కార్యక్రమానికి కొడకండ్ల మండల కాంగ్రెస్ , బీసీ సంఘాల నాయకులు ఢిల్లీలో 6.7 వ తేదీన జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొని తిరుగు ప్రయాణమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, దేశగాని నాగరాజు గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, బొమ్మగాని విక్రమ్ గౌడ్, నారెడ్డి వెంకట రెడ్డి, అయిత రాజు, వెన్నం శ్రీనివాస్, మసురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## బయ్యారం మండల బీజేపీలోకి త్వరలో భారీగా చేరికలు

**బయ్యారం, ఆగస్టు 8. ప్రజా జ్యోతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతోన్న తరుణంలో కాషాయదళం వలసలపై ఫోకస్‌పెట్టిసీక్రెట్ఆపరేషన్ చేస్తోందని సమాచారం.గుట్టుచప్పుడు కాకుండా మాజీ సర్పంచులు, ఎంపిటిసి లు ముఖ్యనేతలకు గాలమేసింది మండల బీజేపీ.అది కూడా ఇద్దరో ముగ్గురో కాదు... ఏకంగా 22మందిని.. అవును, 22మంది మాజీ ముఖ్య నాయకులు...ఇదిలా ఉంటే బీజేపీ పార్టీ బయ్యారం మండలంలో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్,కాంగ్రెస్ నేతలను తమ పార్టీలోకి లాగేందుకు సీక్రెట్ ఆపరేషన్‌నుచేపడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే బీజేపీలో చేరేందుకు 22 మంది ఇతర పార్టీ ల ముఖ్య నాయకులు సిద్ధంగా ఉన్నారని బీజేపి నాయకులు తుమ్మల శ్రీనివాస్,నాయిని శ్రీనివాస్ సూచనప్రాయంగా తెలిపినట్లు సమాచారం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఆ నాయకులు కమలం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు.అయితే ఆ 22మంది ఎవరోచెప్పేందుకు తుమ్మల శ్రీనివాస్ నిరాకరిస్తున్నారు.వాళ్లెవరో తెలియాలంటే మరి కొన్ని రోజులు ఆగాలని ఆ నాయకులు సస్పెన్స్‌ను పెంచేశారు. 22 మందిలో కొందరు త్వరలో చేరతారన్న తుమ్మల శ్రీనివాస్, మిగతా నాయకుల కోసం చర్చలు జరుగుతున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ నెల 27 తర్వాత నిత్యం చేరికలు ఉంటాయని వారు తెలిపారు.

## భారీ వర్షాలతో నేల కూలిన ఇల్లు

### ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వేడుకోలు

**నల్లబెల్లి,ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**
గురువారం అర్ధరాత్రి వర్షానికి ఇల్లు కూలిపోయిన ఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో జరిగింది . వర్షంతో భాష బోయిన భాస్కర్ ఇంటి గోడలు నాని పై కప్పుతో సహా మొత్తం ఇల్లు నేలమట్టం అయింది. ఘటనపై రెవెన్యూ అధికారులు ఆర్ ఐ.ఆరూరి కార్తీక్. శుక్రవారం విచారణ జరిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు.

# మూత్రశాలలు లేక ఇబ్బందులుపడుతున్న విద్యార్థులు

**ప్రభుత్వపాఠశాలల్లో కనీస సౌకర్యాలు కరువు**

**ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



**టేకుమట్ల ఆగస్టు 8 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల నందు టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని , కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం10 లక్షలు రూపాయలువెచ్చించి అభివృద్ధిచేశాం అని గొప్పలుచెప్పుకుంటున్న ఎమ్మెల్యే టాయిలెట్స్ లేక విద్యార్థులు పడుతున్న అవస్థలు కనపడుతలేవా అని ప్రశ్నించారు. టాయి లెట్స్ లేక విద్యార్థులు రోడ్డు మీదకి రావడం మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,ప్రమాదంజరిగిత ే బాధ్యు లు ఎవరు?అనిప్రశ్నించారు.ఇకనైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించి విద్యార్థుల కు సరిపడా మూత్రశాలలు నిర్మించే విధం గా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే ఎమ్మార్పీ ఎస్ టీఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా, రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ,బొజ్జపల్లి ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి

**ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయాలని అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.



# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 08 (ప్రజాజ్యోతి) :** మాసవారి తనిఖీల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులతో తనిఖీ చేశారు. ముందుగా భద్రతను పరిశీలిస్తూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. రిజిస్టర్లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపి రామ్, తాసిల్దార్ హుస్సేన్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి శ్రీకాంత్, ఎలక్షన్ సిబ్బంది, భద్రత సిబ్బంది ఉన్నారు.




# శ్రీ నారాయణ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు



**గణపురం ప్రజా జ్యోతి ఆగస్టు 08:** శ్రీ ఆదర్శ వాణి విద్యాసంస్థల అనుబంధ సంస్థ శ్రీ నారాయణ హై స్కూల్ లో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రాఖీ పౌర్ణమి వేడుకలు సాంప్రదాయ బద్దంగా ఎంతో ఉత్సాహంగా జరిగింది విద్యార్థిని విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టి, ప్రేమ, అనుబంధాన్ని చాటుకున్నారు. చిన్నారుల నుండి మాధ్యమిక విద్యార్థుల వరకు అందరూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన నృత్యాలు, పాటలు, అభినయ కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ నారాయణ హై స్కూల్ చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ,రాఖీ పౌర్ణమి భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతుందని. సోదర, సోదరీల మధ్య ప్రేమ, రక్షణ భావనను బలపరిచే ఈ పండుగను పాఠశాల స్థాయిలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని. విద్యార్థుల్లో చిన్ననాటి నుండి విలువలు, సంస్కారం పెంపొందించడమే మా లక్ష్యమని. విద్యతో పాటు మానవీయ విలువలు నేర్పే విద్యా పద్ధతిని అందిస్తున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ పోతుగంటి శశిధరచారి,అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ స్వప్న చారి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర



**టేకుమట్ల ఆగస్టు 8 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్ర బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యశాలి లింగంపల్లి ప్రసాద్ రావు హాజరై మాట్లాడుతూభారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన "హర్ ఘర్ తిరంగా" ఉద్యమందేశవ్యాప్తంగా ప్రజల్లో దేశభక్తిని చాటే అద్భుతమైన కార్యక్రమంగానిలుస్తోంది.ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగరాలని కోరుతూ, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు."జెండా ఎగరేయడం ఒక్కటే కాదు%-%అది మన దేశంపట్ల గౌరవాన్ని,యువతకు మన స్వాతంత్ర్య పోరాట గాథల్ని గుర్తు చేసే అవకాశమిది"అని పేర్కొన్నారు.జిల్లాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని అత్యంత భద్రముగా,సమర్థవంతంగానిర్వహించేందుకు అన్ని శ్రేణుల నాయకులుముందుండాలనిపిలుపునిచ్చారు.ప్రజల్లో జాతీయత గర్వాన్ని పెంచేందుకు ఇంటింటా జెండా ఉద్యమం బలమైన సామూహికసంకల్పంగా ముందుకు సాగాలి.అనంతరం హర్ ఘర్ తిరంగాకార్యాచరణ షెడ్యూల్‌నువెల్లడించారు. ఈకార్యక్రమాలఅమలుతోజాతీయ ఐక్యతను బలోపేతంచేయాలన్నదే పార్టీ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,బిజెపి సీనియర్ నాయకులు కూర సురేందర్ రెడ్డి,బట్టల మొగిలి,మండల ప్రధాన కార్యదర్శిలు బండారి సమ్మయ్య, గాజుల అజయ్, మండల ఉపాధ్యక్షులు తక్కళపల్లి రామారావు,గుండబోయిన తిరుపతి, అంకాల స్వామి, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు పంజల కుమార్ గౌడ్ , దానవేన కుమార్, దేశెట్టిలక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సామూహిక కుంకుమార్చన

**శ్రావణమాస ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 08:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ అర్చకులు మునునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఆలయంలో అంగరంగ వైభవంగా మహిళలు సీతమ్మ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం పూజ అనంతరం మహిళలు అందరూ కలిసి సీతమ్మ అమ్మవారికి వాయనం ఇచ్చుకుంటూ వడి నింపే కార్యక్రమాన్ని జరుపుకున్నారు అదేవిధంగా మహిళలందరూ కలిసి వాయినాలు పిచ్చిపిచ్చుకోవటం జరిగింది మహిళలు మాట్లాడుతూ మా ఇంట సిరిసంపదలు సౌభాగ్యాన్ని పొందటం కొరకు శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనను ప్రతి సంవత్సరం ఇదే విధంగా జరుపుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గణపురం ఆర్యవైశ్య సంఘం మహిళలు ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## పాఠశాల ప్రాంగణంలో అబాకస్ డే నిర్వహణ





**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 08:**
మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సాంప్రదాయ రీతిలో నుదుటిన కుంకుమ తిలకం దిద్ది రక్షాబంధన్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థినిలు విద్యార్థులు ఉపాధ్యాయులు నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమంతా దేశానికి రక్ష అని నినాదాలతో పాఠశాల గ్రౌండ్ లో హోరెత్తించారు స్వీట్లు పంచారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మనమంతా కులమత బేధాలు లేకుండా జరుపుకునే పండుగ మనం ఐక్యంగా ఉండి మన జాతిని మన దేశాన్ని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులు సోదర భావం కలిగి ఉండాలని మన సంస్కృతిని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

**ఘనంగా అబాకస్ డే వేడుకలు :**రక్షాబంధన్ వేడుకల అనంతరం ఇంటర్నేషనల్ అబాకస్ డే కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి మేధాశక్తిని మెరుగుపరచుకోవడానికి వారిని గణితంలో జ్ఞానాన్ని పొందడానికి ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బా శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో పూజలు,గోవులకు పండ్లు తినిపించిన

## ఎమ్మెల్యే జీఎస్ఆర్

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 08:**
గణపురంశుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గణపురం మండలంలోని బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాలలో గోవులకు పండ్లు, ఆకుకూరలు తినిపించి, గోమాత పూజ ప్రాధాన్యతను వివరించారు. గోపూజ మన సంప్రదాయంలో ముఖ్యమైనది, గోవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, స్థానిక



ప్రజలు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడియం కృషితో నిండిన చెరువులు

## గోదావరి నీటికి పూజలు నిర్వహించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు



**రఘునాధపల్లి, ఆగస్టు 8(ప్రజజ్యోతి):**
మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చురువతో నియోజకవర్గంలోని అన్ని చెరువులకు మీరు అందించేందుకు కృషి చేస్తున్నారని అలాగే రఘునాధపల్లి మండలంలోని అన్ని చెరువులను జరిగిందని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండలంలోని మండల గూడెం గ్రామంలో గల మల్లిక చెరువు మత్తడి పోస్తుండడంతో గోదావరి నీళ్లకు మేరుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదంలో నడుస్తుందని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని. కడియం చొరవతో 800 కోట్ల తో నియోజకవర్గ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు నామాల బుచ్చయ్య, తోటకూరి రమేష్, డేగల రాజశేఖర్,ఉతేపు సత్యనారాయణ, కుమార్ రఘుపతి, చెంద్రయ్య, ముప్పిడి లక్ష్మణ్, శంకరి రాజు, పిట్టల వెంకటేష్, ఎండి మస్తాన్, ప్రశాంత్,గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్లో రక్షాబంధన్ వేడుకలు




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 08:**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకునే రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల్లో అన్నాచెల్లెళ్లు లేదా అక్కా తమ్ముళ్ల మధ్య సంబంధాన్ని నెలకొలిపే విధంగా విద్యార్థినులు ప్రతి విద్యార్థికి రాఖీ బంధాన్ని ఏర్పరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ రఖీ? అనగా రక్షించడమని సోదరులు ,సోదరీమణుల మధ్య ప్రేమానురాగాల అనుబంధాన్ని తెలియజేసేదని ,ఈ పండుగ గురించి పురాణాల్లో అనేక కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ నేటికీ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు, అనురాగానికి ప్రతీకగా జరుపుకుంటారని తెలియజేశారు. ఉపాధ్యాయినిలు, ప్రిన్సిపాల్ కు సహచర ఉపాధ్యాయులకు రాఖీ కట్టి వారి నుండి చిరుకానుకలు పొంది సోదర, సోదరీమణుల అనుబంధాన్ని బలపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలోసామూహిక వరలక్ష్మి వ్రతం..



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 08:**
ధర్మారావుపేట శివాలయంలొ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో సామూహికంగా గ్రామంలోని మహిళలు ఐకమత్యంగా చేసారని సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.. శ్రావణమాసం శుక్ల పక్షం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేయడం ఆదినుంచి వస్తున్న అనవయితీగా సంప్రదాయమని ఈ వరలక్ష్మి వ్రతం చేస్తే అష్టలక్ష్మిని పూజించిన ఫలితం వస్తుందని వరలక్ష్మి వ్రతం చేస్తే మంచి భర్త మంచి సంతానం అష్టైశ్వర్యలతో పాటు ప్రేమ కీర్తి శాంతి సంతృప్తి సంతోషం శక్తి కోరుకున్న వరాలు సిద్ధిస్తాయని ఆలయ అర్చకులు లంక కిషన్ శర్మ పూజ విధానంలొ భాగంగా భక్తులకు తెలియజేసారని ఈ సామూహిక వరలక్ష్మి వ్రతంలొ పిల్లలు పెద్దలు పెళ్లికాని యువతిలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వృద్ధురాలికి చేయూత అందజేత

**వరంగల్ సిటీ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):**సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు ఎటువంటి ఆధారం లేక ఇబ్బందుల్లో ఉన్న వృద్ధురాలికి చేయూతనందించారు. భర్త చనిపోయి ఏ ఆధారం లేక ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నగరంలోని కాశిబుగ్గ కు చెందిన వృద్ధురాలు కొండబత్తిని వెంకటలక్ష్మి కుటుంబానికి గురువారం రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఇది సనాతన హిందూ సేవా సమితి వారి 96వ సేవా కార్యక్రమమని ఈ సందర్భంగా బాధ్యులు తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు సహకరిస్తున్న దాతలకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, పెరుమాండ్ల శ్రవణ్ పాల్గొన్నారు.



# త్రాగునీటి వల్ల చర్మ సమస్యలు పట్టించుకోని గ్రామపంచాయతీ

- బోరు నీటితో గ్రామ ప్రజల అవస్థలు చర్మ సమస్యలు వస్తున్న పట్టించుకోని గ్రామపంచాయతీ
- బోరు నీటిని గ్రామంలో విడుదల చేయడంతో నీటిలోఫంగస్ చేరి చర్మ వ్యాధులు ప్రబలుతున్న
- నీటిని పరీక్షించకుండా వదులుతున్నారని ప్రజల ఆరోపణ
- నీటిని శుద్ధి చేసి పంపించాలని అధికారులను వేడుకుంటున్న ప్రజలు





రాయపర్తి ఆగస్టు 8 ప్రజా జ్యోతిః వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ హనుమాన్ గుడి పక్కన కొన్ని సంవత్సరాల క్రితం వేసినటు వంటి బోరు లో ఉప్పు నీటి ద్వారా ఫంగస్ (నాచు) రావడం వల్ల పంపిణీ అవుతున్న నీరు రంగు మారి ఆకుపచ్చగా వస్తు ఆ నీటిని వాడుకుంటున్న వారికి చర్మ వ్యాధులు వస్తున్న ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి నీటిని వదలడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ద్వారా విడుదలవుతున్న బోరునీటి ద్వారా ఆ నీటిని డైరెక్టుగా విడుదల చేయడంతో వాడుకుంటున్నా వారికి గజ్జి గోకుడు ,దురదలు పసిరికలు టైఫాయిడ్ లాంటి వ్యాధులు వస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి గాని సిబ్బంది గానీ పట్టించుకోకపోవడం ఆ నీటిని పరీక్షలకు పంపకపోవడం తో ప్రజల ఆరోగ్యం పై అధికారులకు ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది ఆ నీటిని వైద్యుల ద్వారా పరీక్షించజేసి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందించాలని ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామపంచాయతీ ముందు ధర్నా రాస్తారోకో చేస్తామని ప్రజలు చెప్పున్నారు. వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శి అధికారులు స్పందించి స్వచ్ఛమైన శుద్ధిత నీటిని అందించి రోగాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని కోరుతున్నారు. కనీసం నీటిని క్లోరినేషన్ చేయించి, బ్లీచింగ్ పౌడర్ వేసి శుద్ధి చేసి పంపించాలని అధికారులను కోరుతున్నారు గ్రామం మొత్తం మిషన్ భగీరథ నీటి నీ అందించకున్న నీటిని వైద్యులతో పరీక్షింపజేసి స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని రోగాల బారిన పడకుండా రక్షించాలని కోరుతున్నారు. దీంతోపాటు పరిసరాలను శుభ్రం చేయించి పారిశుద్ధ్యం పై శ్రద్ధ వహించి దోమలు ఈగలు కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ప్రజారోగ్యాన్ని రక్షించాలని వారు కోరుతున్నారు.

# గురుకుల కళాశాలలో పోలీసు జాగృతి కళాజాత ప్రదర్శన




వరంగల్ సిటీ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): నగరంలోని ఉర్సు గుట్ట బైపాస్ రోడ్ లోని మహాత్మ జ్యోతి పులే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం అజాంజాహి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పోలీసు జాగృతి కళాబృందం వారిచే విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ , ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, చట్టాల గురించి మరియు పోలీస్ అత్యవసర సేవలు టోల్ ఫ్రీ నెంబరు, డయల్ 100 వంటి విషయాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిల్స్ కాలనీ సిఐ బొల్లం రమేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, పోలీసు జాగృతి కళాబృందం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయండి

- నగర మేయర్ గుండు సుధారాణి- సాస్కి పథకం విధి విధానాలను మేయర్‌కు వివరించిన కమిషనర్, అధికారులు



వరంగల్ సిటీ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ (సాస్కి) పథకం ప్రతిపాదనల రూపకల్పనపై కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ స్కీమ్ యొక్క విధి విధానాలను మేయర్ కు వివరిస్తూ 10 లక్షల జనాభా కేటగిరి విభాగంలోకి నగరం వస్తుందని ఇందులో భాగంగా స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు, గ్రౌండ్ వాటర్ రీచార్జ్, యూనిక్ ఐడి హౌస్ నెంబర్ లు, బావుల రీచార్జింగ్, నీటి వనరుల పునరుద్ధరణ, ప్రభుత్వ ప్రైవేటు అసెస్మెంట్ ల మ్యాపింగ్, నైబర్ హుడ్ పార్క్ ల ఏర్పాటు, వాటర్ సప్లై, స్ట్రాం వాటర్ డ్రైన్స్, జీఐఎస్ మ్యాపింగ్ వంటి అంశాలను వివిధ దశలలో చేయడం వల్ల నగరాభివృద్ధికి దశల వారీగా నిధులు (ఇంటెన్సివ్స్) లభిస్తాయని ఇందులో కొన్ని అంశాలకు డిపిఆర్ సిద్ధం చేయాల్సి ఉంటుందని, మరోకొన్నిటికి నేరుగా ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్యక్రమ అమలుకు సంబంధించి సమగ్ర వివరాలను సాధ్యా సాధ్యాలను అధ్యయనం చేసి డిపిఆర్ సంబంధిత అంశాలకు రూపకల్పన చేయాలని, మిగతా వాటికి నేరుగా ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఏంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఈఈ లు రవికుమార్, సంతోష్ బాబు, డిఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో రాఖీ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్

- ప్లాస్టిక్ రహిత రాఖీ పండుగ జరుపుకోవాలి

- కార్పొరేటర్ పల్లం పద్మ రవి



వరంగల్ సిటీ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులతో కలసి స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. శుక్రవారం డిఆర్ సిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్షా బంధన్ కార్యక్రమంలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక డివిజన్ ప్రజలు ప్లాస్టిక్ రహితంగా రాఖీ పండుగ చేసుకోవాలని పూలతో, చెట్ల ఆకులతో, పేపర్ తో తయారు చేసిన రాఖీ లతో స్థానిక డివిజన్లో మున్సిపల్ అధికారులకు, జవాన్లకి, మున్సిపల్ కార్మికులకి మరియు ప్రజలకి స్థానిక కార్పొరేటర్ ప్లాస్టిక్ రహిత రాఖీని కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేపు జరగబోయే రాఖీ పండుగను డివిజన్ ప్రజలంతా పర్యావరణహితంగా జరుపుకొని ప్రజలంతా సుఖశాంతాలతో ఉండి రాబోయే రోజులలో ప్లాస్టిక్ రహిత డివిజన్ గా తీర్చిదిద్దుతానని, డివిజన్ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాటు డిఆర్ సిసి ఉరుసు గుట్ట ఆపరేటర్ మాదాసి సుమలత, సూపర్వైజర్ రాజు, జవాన్లు ఒరుగంటి జీవన్, సారంగపాణి, కిరణ్, మున్సిపల్ కార్మికులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గొండి మండలంలో పునరుద్ధరైనా బస్ సర్వీస్.

- బస్ సర్వీస్ ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్



నర్సంపేట/ప్రజాజ్యోతిః నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం దుగ్గొండి మండలంలోని మైసంపల్లి ముద్దునూరు తోపాటు నందిగామ వరకు బస్ సర్వీస్ పునరుద్ధరణ కార్యక్రమం నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. నర్సంపేట బస్ డిపో నుండి గిర్నిబావి, దుగ్గొండి మండలం కేంద్రం నుండి మైసంపల్లి ముద్దునూరు నందిగామ వరకు బస్ సర్వీస్ పునరుద్ధరణ చేయడం జరిగిందని, గత ఐదు సంవత్సరాల నుంచి బస్సు సౌకర్యం లేక ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి బస్సు సర్వీస్ ను పునరుద్ధరణ చేయవలసిందిగా ఆదేశించగా,వారి సూచనల మేరకు ఈ బస్సు సర్వీస్ పునరుద్ధరణ చేపట్టడం జరిగిందని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ తెలిపారు.రాబోవు రోజులలో నర్సంపేట లోని అన్ని గ్రామాలకు బస్ సర్వీసులు తీసుకువచ్చే విధంగా ఎమ్మెల్యే కృషి చేయడం జరుగుతుందని, నర్సంపేట అభివృద్ధికై ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారు కృషి చేస్తున్నారని,వారి నాయకత్వంలో నర్సంపేట అభివృద్ధి పథంలో నడుస్తుందని,ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నది అని అన్నారు.ఈ బస్ సర్వీస్ ప్రారంభోత్సవం సందర్భంగా మైసంపల్లి, ముద్దునూర్, నందిగామ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ,ధన్యవాదములు తెలిపారు. తమ గ్రామాలకు బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే వెంట నడుస్తూ,వారి అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట బస్ డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, ఉపాధ్యక్షులు వెంకటయ్య మాజీ ఎంపిటీసీ బొల్లెపెల్లి రాము , మాజీ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్, ముద్దునూర్ గ్రామ అధ్యక్షుడు పసుల సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకటి అజిత్, గంగారపు శ్రీకాంత్, కక్కెర్ల అశోక్, వడ్డెపెల్లి రాజు, ఐలయ్య,బీసీ సెల్ బస్ డిపో అధ్యక్షులు కంది కొండ మోహన్, సెక్యూరిటీ హెడ్ గార్డ్ వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**- డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**



**వరంగల్ సిటీ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ శుక్రవారం నగరంలోని ఖిలా వరంగల్ పరిధి విద్యానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ క్యాంపును పర్యవేక్షించారు. స్థానిక వైద్యాధికారిని డాక్టర్ సుధ ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించి చికిత్సలు అందజేశారు. అనంతరం డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటూ వ్యాధులు సంభవిస్తుంటాయి, ఇవి వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత లేకపోవడం, ఈగలు దోమలు వృద్ధి చెంది వాటి ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. అలాగే కలుషితమైన ఆహారము నీరు తీసుకోవడం వలన తీవ్రమైన నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, టైపాయిడ్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రజలు దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, కలుషితముగాని ఆహారము నీరును తీసుకొని వ్యాధులకు గురికావద్దని కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలను పాటించాలని తెలిపారు. ఆగస్టు11న నిర్వహించబోయే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమమును ప్రతి అంగన్వాడి సెంటర్లో, పాఠశాలలో, కళాశాలలో, ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వివిధ శాఖల సమన్వయంతో ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమమును విజయవంతం చేయడానికి సరియైన ప్రణాళిక తయారు చేసుకోవడం జరిగినది. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని పిల్లలకు నట్టల నివారణ కొరకు ఈ ఆల్బెండజోన్ మాత్రలను తప్పనిసరిగా వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని హనుమకొండ సుధా, ఆరోగ్య కార్యకర్తలు శ్రీలత, సంజీవ్ కుమార్, ఆశ కార్యకర్త సృజన, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**- కమిషనర్ తో కలిసి ఆర్ పి లకు మొక్కలు అందజేసిన చేసిన మేయర్**



**వరంగల్ సిటీ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి (రిసోర్స్ పర్సన్ )లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో మెప్మాకు చెందిన ఆర్ పి లకు మొక్కల అందజేత కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మైదాన ప్రాంతాలు, ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటడమే కాకుండా ఇండ్లలో కూడా మొక్కలు నాటాలని కోరుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్పొరేషన్ తరపున నర్సరీలలో మొక్కలు పెంచి అందజేయడం జరుగుతుందని, మొక్కలను నాటకుండా వృధాగా వదిలేస్తే కమిషనర్ చర్యలు తీసుకుంటారని రిసోర్స్ పర్సన్ లు, స్వయం సహాయక బృంద సభ్యురాలు మొక్కలను వృధాగా పడవేయకుండా కచ్చితంగా నాటేలా చూడాలని, నగరాలలో కుండీలలో మొక్కలు పెంచే సాంప్రదాయం మొదలైందని, కుండీలలో కూడా మొక్కలను పెంచవచ్చునని, ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రజలు కోరిన మేరకు ఔషధ, పండ్ల మొక్కలను అందజేయాలని నగర పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించి పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. పార్కులను, బండ్ లను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇక డోర్ టు డోర్ (హోమ్ సైడ్) మొక్కల పంపిణీ కార్యక్రమం మిగిలిందని ఇట్టి కార్యక్రమాన్ని ఆర్పీలు విజయవంతంగా పూర్తి చేసినట్లయితే వన మహోత్సవ కార్యక్రమం నగరంలో విజయవంతం అవుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేలా ప్రతి గృహానికి బల్దియా నుండి మొక్కలను అందజేయడం జరుగుతుందని, సోమవారం నుండి ప్రతి వార్డులో కార్యక్రమాలు ఏర్పాటు చేసి మొక్కలను అందజేయాలని, ప్రతి ఇంటికి మొక్కలను అందజేసే కార్యక్రమంలో ఆర్పీలది ప్రత్యేక బాధ్యత అని, సానిటేషన్ హార్టికల్చర్ విభాగాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ స్థానిక కార్పొరేటర్ సహకారంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి, టి ఎం సి రమేష్, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్ సిటీ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఆగస్ట్ 11 మరియు18వ తేదీలలో నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1328 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 96214 బాలురు, 99954 బాలికలు , మొత్తం 196168 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. వారందరికీ ఆరోగ్య సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఒక సంవత్సరము వయసు నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని తెలిపారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, సిడిపిఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎన్జీవోస్ మొదలగువారు ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు ఒకవేళ సమస్యలు వచ్చినా వెంటనే సంబంధిత వైద్యాధికారి సిబ్బంది ద్వారా సేవలందిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డా. ప్రకాష్, డా. కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామాలలోవరలక్ష్మి వ్రతోత్సవాలు

**మహిళల భక్తి శ్రద్ధలతో కళకళలాడిన ఆలయాలు.**



**నల్లబెల్లి.ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ,వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాలు శ్రావణ మాస శుక్రవారం సందర్భంగా ఆద్యంతం ఆధ్యాత్మికతతో కళకళలాడాయి సాంప్రదాయాన్ని కాపాడే అద్భుత దృశ్యాల మధ్య వరలక్ష్మి వ్రత వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి ముఖ్యంగా మహిళలు ఉదయాన్నే లేచి పూజా సామగ్రిని సిద్ధం చేసి సాంప్రదాయ దుస్తుల్లో వరలక్ష్మి దేవిని అలంకరించి పూజలు చేశారు ప్రతి ఇంటా హరివిల్లు రంగులతో ముగ్గులు, పూజా మండపాలు, పసుపు కుంకుమల సుగంధం ఆ పరిసరాలను భక్తిమయంగా మార్చాయి. వ్రతానంతరం సమీప దేవాలయాలకు మహిళలు తలంపులు సమర్పిస్తూ దర్శనాలు పొందారు. పూజ అనంతరం మహిళలు ఒకరికొకరు వాయనాలు, పసుపు, బొట్టు ఇచ్చి శుభాకాంక్షలు పంచుకున్న దృశ్యాలు సామాజిక ఐక్యతకు చక్కటి ఉదాహరణగా నిలిచాయిప్రతి ఊరు తన సొంత భక్తి శైలిలో ఉత్సవాన్ని నిర్వహించగా ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు, హారతులు నిర్వహించడమే కాకుండా భక్తుల రాకతో సందడిగా మారాయి.ఈ వేడుకలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆధ్యాత్మిక నిబద్ధతను సమాజంలో సాంప్రదాయ ప్రాధాన్యతను చాటిచెప్పాయి. అలాగే, భక్తి, భౌతిక అభివృద్ధితో పాటు సామాజిక ఐక్యతకు ఇవి వేదికగా నిలుస్తున్నాయి.ఇలాంటి ఉత్సవాలు గ్రామీణ జీవన శైలిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని చెప్పవచ్చు.

## హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి,



**శాయంపేట ఆగస్టు 8 ప్రజా జ్యోతి :**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సన్నాహక సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ఉద్దేశంతో ప్రజల్లో జాతీయ పతాకం పట్ల గౌరవం కల్పించి, దేశభక్తిని బలోపేతం చేయాలని సంకల్పంతో రాష్ట్రపార్టీ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమన్ని ఆగస్టు 10నుండి 12 తేదీల మధ్య మండలంలో తిరంగా యాత్ర నిర్వహించడం జరుగుతుంది ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయని వారు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు బీజేపీ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయలని. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రాంగణాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేస్తూ దేశభక్తిని చాటాల్సిన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి పౌరుడు విధిగా పాల్గొనాలని ప్రతి ఇంటికి వెళ్లి త్రివర్ణ పతాకాలను పంపిణీ చేయడం ద్వారా ప్రజల మధ్య దేశభక్తిని పెంపొందించాలనే సంకల్పంతో పార్టీ శ్రేణులు ముందుకెళ్లాలని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ముగింపులో హర్ ఘర్ తిరంగా ఉద్యమాన్ని శాయంపేట మండలంలో ఘనంగా నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు వనం దేవరాజ్, మండల కార్యదర్శి మేకల సుమన్, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, పైడిమల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌వుడ్ హాస్టల్ ఎదుట విద్యార్థి, బంధువుల నిరసన

### ఋహాస్టల్ యాజమాన్యంపై తీవ్ర ఆరోపణలు



**హసన్‌పర్తి, ఆగస్టు-08(ప్రజాజ్యోతి):**
హసన్‌పర్తి మండలంలోని గ్రీన్‌వుడ్ హాస్టల్ ఎదుట మంగళవారం ఓ విద్యార్థి మరియు ఆయన బంధువులు నిరసనకు దిగారు. అసిఫాబాద్ జిల్లాకు చెందిన రాథోడ్ శశాంత్ అనే విద్యార్థి 9వ తరగతి చదువు కోసం రూ.90,000 ఫీజు చెల్లించి హాస్టల్‌లో చేరాడు. అయితే హాస్టల్ వసతి సౌకర్యాలు సరిగా లేవన్న కారణంగా అక్కడ ఉండనని శశాంత్ స్పష్టం చేశాడు. ఈ నేపథ్యంలో ఆయన తల్లిదండ్రులు హాస్టల్‌కి చేరుకుని తమ లగేజ్ ఇవ్వాలని కోరినప్పటికీ, హాస్టల్ యాజమాన్యం గేటు కూడా తెరవకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని వారు ఆరోపించారు. ఉదయం 10 గంటల నుంచి హాస్టల్ ఎదుటే వేచి ఉన్నా, యాజమాన్యం స్పందించకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రిన్సిపాల్‌ను కలవాలంటే ముందుగా సమాచారం ఇవ్వాలంటూ లోపలికి రానివ్వలేదు. అసిఫాబాద్ నుంచి ఇంత దూరం వచ్చి ఇలా అవమానం ఎదుర్కొంటున్నాం" అని విద్యార్థి బంధువులు వాపోయారు. హాస్టల్ యాజమాన్య వైఖరిపై జిల్లా అధికారులు, విద్యాశాఖ స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బండి సంజయ్ నేతృత్వంలో తెలంగాణ లో బిజెపి పార్టీ శక్తివంతంగా తయారైంది

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్.

**ఎల్కతుర్తి ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం నుండి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల నాయకులు ఫోన్ టాపింగ్ కేసులో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిట్ విచారణ సందర్భంగా సంజయన్నకు మద్దతుగా దిల్కుశ గెస్ట్ హౌస్ నుండి భారీ ర్యాలీగా తరలి వెళ్ళరు అనంతరం విలేకరులతో శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల మనుషుల్లో గెలుచుకున్న ధైర్యవంతుడు సమర్థవంతమైన ఆయన కరీంనగర్ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించి భారతీయ జనతా పార్టీలో ప్రముఖ నాయకుడిగా ఎదిగాడు ఆయన నేతృత్వంలో తెలంగాణ లో పార్టీ



శక్తివంతంగా తయారైంది ప్రజా సంఘాలయాత్ర ద్వారా తెలంగాణ వ్యాప్తంగా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకునే వారికి వెన్నంటి ఉన్న వ్యక్తి అన్న అన్న అంటూ పిలిచే యువతకు ఆదర్శంగా నిలిచాడు ఇలాంటి ప్రజా నాయకులు తెలంగాణకు బిజెపి పార్టీకి దొరకడం మాకు చాలా అదృష్టంగా భావిస్తున్నాం, అదేవిధంగా ఈ సిట్ విచారణ లో కాంగ్రెస్ పార్టీపై మాకు ఇలాంటి నమ్మకం లేదని దీనిని సిబిఐకి అప్పగించాలని మేము మా మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

## హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తా, ఎమ్మెల్యే జి ఎస్ ఆర్,





**శాయంపేట ఆగస్టు 8 ప్రజా జ్యోతి :**
కస్తూరిబా బాలికల హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యేకస్తూరిబా బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్లోని భోజనం, వసతి, విద్యా ప్రమాణాలు,బోధన గుణ నిల్వ వంటి అంశాలపై ప్రతి తరగతి గదులు,కిచెన్ రూమ్, డైనింగ్ రూమ్స్ తిరుగుతు తనిఖీ చేశారు. విద్యార్థులను,ఉపాధ్యాయులను హాస్టల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో హాస్టల్లో కోతుల బెడద దోమల నివారణ తరగతి గదుల్లో ఫ్యాన్లు లేకపోవడం లాంటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు. విద్యార్థుల మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని,విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని,పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పాఠశాలలో కొరతలున్న వసతులు,మౌలిక సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సూచించారు. భవిష్యత్‌లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. కోతులు రాకుండా సోలార్ ఫెన్సింగ్, దోమలు రాకుండా తరగతి గదులకు జాలీలు, విద్యార్థులకు బెడ్లు సకాలంలో అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం హాస్టల్ విద్యార్థినులు ఎమ్మెల్యే కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చిందంరవి,చక్రపాణి,కృష్ణమూర్తి,కట్టయ్య,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ వరలక్ష్మి వ్రతం

### వరలక్ష్మి అమ్మవారి అనుగ్రహం కోసం వ్రతపూజ కార్యక్రమం-ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయంలో) శుక్రవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం వర్షఋతువు శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మి వ్రత పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయంలో) ప్రత్యేక పూజలలో కళాశ గనాధిపతి పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామికి,పంచామృత సహిత రుద్రాభిషేకం, అష్టోత్తర బిల్వార్చన, గౌరీ అమ్మవారికి సాముహిక అభిషేకం కుంకుమార్చనలు నిర్వహించామని ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య అర్చక సంఘం మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. వల్భాపూర్,చుట్టూ పక్కన గ్రామాలలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి అమ్మవారి వ్రతము ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం పోసి ముత్తైదులకువాయనంఇచ్చిమొక్కచెల్లించుకున్నారు. తదనంతరము ం ఆలయమునకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేసి



వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, సభ్యులు తిరుపతి రావు,సాయి, రాహుల్, చరణ్,విజయశ్రీ,సునీత,కొండాసునీత,రస్మిత,రమాదేవి,సౌందర్య, పూజా,లయశ్రీ, వీణా, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 11 అక్రమ ఇసుక డంప్ సీజ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా**
**పాముల పేట, మేడిపల్లి ఇసుక రీచ్ మూసివేత**
**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు**
**అక్రమ ఇసుక రవాణా పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , ఆగస్టు-08:జిల్లాలో 11 అక్రమంగా ఇసుక డంప్ లను సీజ్ చేసి మూసివేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ప్రాంతంలో 5 ఇసుక డంప్ లు, మంథని ప్రాంతంలో 3 ఇసుక డంప్ లు, శ్రీరాం పూర్, రామగిరి, ధర్మారం మండలాల్లో ఒక్కో అక్రమ ఇసుక డంప్ మొత్తం 11 అక్రమ ఇసుక డంప్ లను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై సంబంధిత సెక్షన్లతో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాముల పేట మేడిపల్లి ఇసుక రీచ్ లను శాశ్వతంగా మూసి వేస్తున్నామని అన్నారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకుంటామని, ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని కలెక్టర్ అక్రమార్కులను ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## రాబోయే 10వ తరగతి పరీక్షల్లో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ప్రతి రోజూ గురుకులాల్లో స్టడీ అవర్స్ నిర్వహించాలి**
**పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-08:-రాబోయే 10వ తరగతి పరీక్షల్లో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుకులాల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ దిశగా అవసరమైన కార్యాచరణను ఇప్పటినుంచి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు గురుకులంలో స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి బాగా చదువుకునేలా చూడాలని అన్నారు. జిల్లాలో వర్షాలు ఉధృతంగా కురుస్తున్న నేపథ్యంలో గురుకులాల వద్ద అప్రమత్తంగా ఉండాలని, పిల్లల ఆరోగ్య అంశంలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వవద్దని అన్నారు. పిల్లలకు చల్లబడిన ఆహారం అందించడానికి వీలు లేదని, రెగ్యులర్ గా తాజా ఆహారం వేడి వేడిగా అందించాలని అన్నారు. పిల్లల భోజనంలో ఉపయోగించే కూరగాయలు, ఇతర వంట సామాగ్రి నాణ్యతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో అందుతున్న త్రాగునీరు నాణ్యతను చెక్ చేయాలని అన్నారు. గురుకులం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.గురుకులాల్లోకి దోమలు రాకుండా పూర్తిస్థాయిలో మెష్ ఏర్పాటు చేయాలని అన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో అవసరమైన మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు అందిస్తే ప్రాధాన్యత ప్రకారం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద సొంతింటి కలను సాకారం చేస్తున్నాం

**మూడు లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు**
**ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**






**హనుమకొండ జిల్లా ప్రతినిధిఃబీ ఆగస్టు 08,(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జి ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొదటి బ్లాకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులను పలువురు లబ్ధిదారులు నూతన వస్త్రాలను బహూకరించారు. నిరుపేదలమైన తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సినంత ఖర్చు చేసి పేదల కల, ఆశను నెరవేర్చలేదన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన వద్దకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలుమార్లు కలిసి ఇండ్ల పంపిణీ గురించి ప్రస్తావించారని అన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు జరిగిందన్నారు. పేదవారి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. కట్టిన ఆరు సంవత్సరాలైన గత పాలకులు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రైమ్ ల్యాండ్ అని, జీవనోపాధికి అన్ని ఆ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఇంకా అర్హులైన పేదవారికి స్థలం ఏరియాలో ఉంటున్న వారికి కూడా కేటాయిస్తామని, అలాంటి వారి జాబితాను కలెక్టర్ రూపొందిస్తే అదనంగా ఇండ్లను కేటాయిస్తామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న మూడేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. హన్మకొండ లో శుక్రవారం ప్రారంభించిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఈ పథకంలో భాగమేనని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఇతర సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు

**జగిత్యాల,ఆగస్టు 8, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణంలోని స్థానిక నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ముందస్తు రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.విశ్వహిందు పరిషత్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు రాఖీ పండుగ విశిష్టతను తెలిపి సెకండ్ ఇయర్ విద్యార్థినులు ఫస్ట్ ఇయర్ విద్యార్థినులు ఒకరికొకరు రాఖీ లు కట్టుకొని ఆప్యాయంగా వేడుకలు జరుపుకొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ శ్రీపాద నరేష్ ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, అధ్యాపకులు, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు శేఖర్,రాజేష్, సాయిచంద్,శివ , విద్యార్థినులు పాల్గొన్నారు.

